తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
ఖమ్మం - నల్లగొండ
భద్రాద్రి కొత్తగూడెం
సూర్యాపేట
యాద్రాద్రి భువనగిరి
ఆదివారం
04 మే 2025
పేజీలు : 8

# సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట

**◆ కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు 105 మంది లబ్ధిదారులకు పంపిణీ ◆ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు**



**బూర్గంపహాడ్ మే 03 (జనంసాక్షి)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు అన్నారు. బూర్గంపహాడ్ మండల కేంద్రం తాసిల్దార్ కార్యాలయంలో శనివారం ఏర్పాటుచేసిన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చిక్కుల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాయం ముఖ్యఅతిథిగా పాల్గొని మండలానికి చెందిన 105 మంది లబ్ధిదారులకు 1కోటి 5 లక్షల12వేల 180 రూపాయల విలువ గల కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తూ%% సబ్బండ వర్గాల ప్రజలకు అండగా నిలుస్తోందని అన్నారు. పేదింటి ఆడపడుచులకు కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ పథకం ఆర్థికంగా ఎంతో తోడ్పాటును అందిస్తుందని తెలిపారు. మహిళల అభివృద్ధికి ప్రజా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందన్నారు, మండలానికి కోట్ల నిధులు సమకూర్చి అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టామని, పేద ప్రజల శ్రేయస్సు కొరకే ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం, మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం,గ్యాస్ సబ్సిడీ, రైతు రుణమాఫీ, సన్న బియ్యం, సన్న ధాన్యం పంటకు 500 బోనస్, ఇలా అనేక పథకాలను అమలు చేసిన రాష్ట్ర ప్రభుత్వానికి రుణపడి ఉంటామని తెలియజేశారు, అదేవిధంగా వేసవి ఎండలు తీవ్రంగా ఉన్నాయని, ప్రజలు జాగ్రత్తలు తీసుకొని తీవ్ర ఎండలకు బయట తిరగొద్దని ఆయన కోరారు. ఏ సమస్య ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని, సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ ఏ డి ఏ తాతారావు, తహసిల్దార్ ముజాహిద్, ఎంపీడీఓ జమలరెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కృష్ణారెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, మహిళ నాయకులు, యువజన నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అధికారులు అండతోనే మట్టి తరలిస్తున్నారు అంటూ స్థానికులు ఆరోపణ..

### రాత్రివేళల్లో చెరువు మట్టి దందా

**ఆత్మకూరు ఎస్..మే 3 ( జనంసాక్షి ) :**
మండల పరిధిలోని నెమ్మికల్ పోల్కమ్మ కుంట చెరువులో శుక్రవారం రాత్రి అక్రమంగా మట్టి తవ్వకాలు చేపట్టారు. ఇటీవల ఇదే గ్రామంలో నీ చౌటచెరువు నుండి ఇటుక బట్టీలకు అక్రమంగా మట్టి తరలిస్తున్న ట్రాక్టర్లను జెసిబిని అడ్డుకున్న అధికారులు పోలీసులు పోల్కామ్మకుంటలో స్థానికులు అధికారుల సహకారంతో స్థానికులు అనుమతులు లేకుండా జెసిబి ట్రాక్టర్లతో అర్ధరాత్రి ఇష్టానుసారంగా మట్టి తవ్వకాలు చేసి తరలించారని స్థానికులు ఆరోపించారు. గత కొంత కాలంగా గ్రామంలో ట్రాక్టర్ల యజమానులు రెండు ముఠాలుగా చేరి అధికారులకు ముడుపు లిచ్చిచెరువుల నుండి అక్రమంగా మట్టి తవ్వకాలు చేపడుతున్నారని ఆరోపించారు. ఇందుకు అధికారులు అంతర్గతంగా సహకరిస్తూ చెరువుల లూటీ చేస్తున్నారని ఆరోపించారు. అక్రమంగా చెరువు మట్టి తవ్వకాలు చేపట్టిన వారిపై చర్యలు తీసుకున్నట్లయితే కలెక్టర్ కార్యాలయం ముందు ఆందోళన చేపడతామని స్థానికులు ఆరోపిస్తున్నారు.

## సివిల్స్ విజేత అంజనేయలుకు రాష్ట్ర నాయకుల అభినందనలు



**కొండమల్లేపల్లి, మే 3 ( జనంసాక్షి ) :**
యూపీఎస్సీ సివిల్ సర్వీసెస్ పరీక్షలో 934వ ర్యాంకు సాధించి తెలంగాణ రాష్ట్రానికి గర్వకారణంగా నిలిచిన నాగర్ కర్నూల్ జిల్లా, వంగూరు మండలం, తిప్పారెడ్డిపల్లి గ్రామానికి చెందిన గోకమల్ల అంజనేయలును మాలమహానాడు రాష్ట్ర స్థాయి నాయకులు బహుజన మేధావి డాక్టర్ యేకుల రాజారావు యేకుల సురేష్, మేడ సైదులు, బోయిని చంద్రమౌళి, నూనె సురేష్, కోడిరెక్క చెన్నయ్య, బత్తుల దినాకర్, దొడ్డిముత్యం, బాలకృష్ణ, చేపూరి మురళి, ప్రముఖులు కలిసి సత్కరించి అభినందించారు. నిరుపేద దళిత కుటుంబం నుండి వచ్చి అనేక ప్రతికూల పరిస్థితులను అధిగమించి ఏడవ ప్రయత్నంలో దేశ అత్యున్నత సర్వీసులకు ఎంపిక కావడంపై నేతలు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ అంజనేయలు పట్టుదల అకుంఠిత దీక్ష నేటి యువతకు ఆదర్శమని కొనియాడారు. గ్రామీణ నేపథ్యం ఆర్థిక ఇబ్బందులు లక్ష్య సాధనకు అడ్డుకావని అంజనేయలు నిరూపించారని ప్రశంసించారు. ఏడేళ్లపాటు ఏమాత్రం వెనుకడుగు వేయకుండా వైఫల్యాల నుండి పాఠాలు నేర్చుకుని దృఢ సంకల్పంతో సివిల్స్ సాధించడం గొప్ప విషయమని అన్నారు. అంబేద్కర్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని చదువు ద్వారా ఉన్నత స్థాయికి చేరాలనే తపన అభినందనీయమని పేర్కొన్నారు. అంజనేయలు విజయం తెలంగాణ రాష్ట్రానికి ముఖ్యంగా గ్రామీణ ప్రాంత యువతకు అణగారిన వర్గాలకు గొప్ప స్ఫూర్తినిస్తుందని నేతలు అభిప్రాయపడ్డారు భవిష్యత్తులో ఐఏఎస్ అధికారిగా దేశానికి రాష్ట్రానికి మంచి సేవలు అందించి ప్రజల మన్ననలు పొందాలని వారు ఆకాంక్షించారు. ఈ గుర్తింపు ప్రశంసలకు అంజనేయలు నాయకులకు కృతజ్ఞతలు తెలిపారని పేర్కొన్నారు.

## లిఫ్ట్‌లో నుండి జారి పడి ఒకరి మృతి



**చౌటుప్పల్, మే 3(జనం సాక్షి):**
లిఫ్ట్‌లో జారి పడి ఒకరు మృతిచెందిన సంఘటన చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలోని సుందరయ్య కాలనీలో చోటు చేసుకుంది. సీఐ మన్మధకుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన సిరిగిరి శ్రీరామమూర్తి (39) దివీస్ పరిశ్రమలో ఉద్యోగం చేస్తూ చౌటుప్పల్‌లో గత 15 సంవత్సరాలుగా నివసిస్తున్నాడు. వేసవి సెలవులు కావడంతో శ్రీరామమూర్తి భార్య ప్రశాంతి తన ఇద్దరు పిల్లలతో తల్లిగారి ఊరు బాపట్ల జిల్లాకు వెళ్ళారు. కాగా, శుక్రవారం రాత్రి శ్రీరామమూర్తి స్నేహితుడైన అమరనేని రమేష్ ఇంటికి భోజనానికి వెళ్ళి తిరిగి రాత్రి 10 గంటల సమయంలో ఇంటికి బయలుదేరాడు. శ్రీరామమూర్తి వెళ్ళిన కొద్దిసేపటికే బయట పెద్ద శబ్దం రావడంతో లిఫ్ట్‌లో జారిపడి గాయాలకు గురై ఉన్నాడు. వెంటనే రమేష్ చుట్టుపక్కల వారి సహాయంతో శ్రీరామూర్తిని అంబులెన్స్ ద్వారా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా పరీక్షించిన వైద్యులు అప్పటికే చనిపోయినట్లు నిర్ధారించారు. మృతదేహన్ని పోస్టు మార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. మృతుని భార్య ప్రశాంతి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.



## ఎమ్మెల్యే బాలు నాయక్ ను కలిసిన తహసీల్దార్ నరేందర్

**కొండమల్లేపల్లి, మే 3 ( జనంసాక్షి ) :**
కొండమల్లేపల్లి మండల నూతన తహసీల్దార్ గా శుక్రవారం బాధ్యతలు స్వీకరించిన ఎం. నరేందర్ దేవరకొండ క్యాంపు కార్యాలయంలో శనివారం ఆర్ఐ శ్రీనివాస్ తో కలిసి ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ ను మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మండల రెవిన్యూ కార్యాలయ పరిస్థితులు సిబ్బంది తదితర వివరాలు వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రెవిన్యూ అధికారులతో సంభాషిస్తూ ప్రజలకు సమర్థవంతంగా సేవలు అందించాల్సిన బాధ్యత రెవెన్యూ అధికారులపై ఉందని గుర్తు చేశారు. అధికారుల విధులు పారదర్శకంగా ఉండాలని సూచిస్తూ ప్రజా పాలనలో అధికారులు ప్రజల పట్ల జవాబుదారిగా వ్యవహరించాలని ఆయన కోరారు. మండల రెవెన్యూ కార్యాలయానికి సమస్యలతో వచ్చే ప్రతి పౌరునికి తక్షణమే సేవలు అందేలా చూడాలని తహసీల్దార్ కార్యాలయం ప్రజలకు నమ్మకంగా ఉండే విధంగా పనిచేయాలని ఎమ్మెల్యే బాలు నాయక్ అధికారులకు సూచించారు. ధరణిలో ఉన్న లోపాలను సవరిస్తూ ప్రభుత్వం ప్రతిష్టాత్మంగా భూ భారతి ప్రవేశపెట్టిందని భూ భారతిలో రైతులకు అన్యాయం జరగకుండా భూముల సమస్యలను పరిష్కరించాలని సూచించారు. మండల ప్రజల సమస్యల పట్ల అధికారులం తమ విధుల పట్ల నిబద్ధతతో ఉంటామని ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తామని ఎమ్మెల్యే బాలు నాయక్ కు హామీ ఇచ్చినట్లు పేర్కొన్నారు.

## ఆయిల్ ఫామ్ సాగుపై ఆసక్తి చూపుతున్న రైతులు

**కోదాడ,జనంసాక్షి:**
మొన్న జరిగిన తీవ్రమైన గాలులకు మామిడి రైతులు కన్నీరు మున్నీరవుతున్నారు.మండల పరిధిలోని ఆయా గ్రామాల రైతులు మాట్లాడుతూ ఈదురు గాలుల వల్ల తీవ్ర నష్టాన్ని చెవి చూసామని,ప్రతి సంవత్సరం పంట చేతికి వచ్చే సమయానికి గాలి వానలు రావటం వలన మామిడి కాయలు నేలపాలవుతున్నాయని దీనికనుకూలంగా పామాయిల్ సాగు చేయాలని ఆయా రైతులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.కోతుల బెడద దొంగల బెడద దళారీ వ్యవస్థలేని సాగు ఏదైనా ఉందంటే అది ఒక్క పామాయిల్ సాగే అని రైతులు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు.తమ తోటి రైతులు పామాయిల్ సాగు చేసి అధిక లాభాలను అందుకుంటున్నారని వారు కూడా పామాయిల్ సాగు చేయాలని తమ అభిప్రాయాన్ని తెలియపరిచారు.పామాయిల్ సాగువలన లాభాలే కాకుండా అటు పర్యావరణాన్ని కూడా రక్షించవచ్చని సీనియర్ విశ్లేషకులు పేర్కొంటున్నారు.ఈ కార్యక్రమంలో క్షేత్ర సహాయకులు మట్టపల్లి నరేష్,బాలేబోయిన లక్ష్మణ్,రైతులు పాల్గొన్నారు.



# కార్మిక వ్యతిరేకి నరేంద్ర మోడీ 20న జరిగే దేశవ్యాప్త సమ్మె జయప్రదం చేయండి

## దాసరి పాండు సి ఐ టి యు జిల్లా అధ్యక్షులు

**భువనగిరి టౌన్, మే 3(జనంసాక్షి)**

కార్మిక వ్యతిరేకి దేశ ప్రధాని నరేంద్ర మోడీ ని ఈనెల 20న జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియూ జిల్లా అధ్యక్షులు దాసరి పాండు అన్నారు. సిఐటియు ఆధ్వర్యంలో మే 20వ తేదీన జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ భువనగిరి పట్టణంలో అంగన్వాడి హమాలి, ఇండస్ట్రీయల్ఏరియాలో పరిశ్రమల యజమానులకు వివిధ రంగాల యాజమాన్యాలకు సమ్మె నోటీసులు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా దాసరి పాండు మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కార్మిక వర్గ వ్యతిరేకని,కార్మికులు అనేక పోరాటాలు చేసి సాధించుకున్న చట్టాలను యజమానాలకు కట్టబెడుతూ కార్మికుల శ్రమను దోచుకోవడానికి అవకాశం ఇస్తున్నారని 44 కార్మిక చట్టాలను నాలుగు కోడ్ లుగా చేసి కార్మికులను యాజమాన్యానికి దాసులుగా చేస్తున్నదని కార్మిక



వర్గంపై అనేక రూపాల దాడి చేస్తున్నదని లక్షలాదిమంది కార్మిక వర్గం స్కిల్ వర్కర్లు గా అసంఘటిత రంగంలో ప్రభుత్వ రంగాల్లో కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులుగా కార్మికులుగా పనిచేస్తున్నారని నేటికీ ఎలాంటి చట్టాలు అమలు చేయకుండా వెట్టి చాకిరి చేయించుకుంటున్నదని స్కిల్ వర్కర్లను పర్మినెంట్ చేయాలని కార్మికులకు అందరికీ సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల రంగంలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగ కార్మికులందరినీ రెగ్యులర్ చేయాలని



కార్మిక చట్టాలు అన్ని రంగాల్లో అమలు చేయాలని తదితర డిమాండ్ల పైన జరుగుతున్న దేశవ్యాప్త సమ్మెలో కార్మిక వర్గం అధిక సంఖ్యలో పాల్గొని నరేంద్ర మోడీ అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి మాయ కృష్ణా, అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి సిల్వేర్ రమాకుమారి, సత్తయ్య వెంకటేశం,రామకృష్ణారెడ్డి, దినేష్, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.



# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేసిన డిసిఓ

## మెరుగైన వసతులను కల్పించాలని అధికారులకు ఆదేశం

**మర్రిగూడ, మే 3 (జనంసాక్షి)**

ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేసిన డిసిఓ, మర్రిగూడ మండలంలోని శివన్నగూడ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శనివారం నల్లగొండ జిల్లా డిసిఓ వెంకటేష్ తనిఖీ చేశారు, ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించి రైతులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు, కొనుగోలు కేంద్రంలో రైతులకు మెరుగైన వసతులను కల్పించాలని అధికారులను ఆదేశించారు, ఈ కార్యక్రమంలో మర్రిగూడ తాసిల్దార్ బక్క శ్రీనివాస్, వ్యవసాయ అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులు ఎండ నుండి ఉపశమనం పొందడానికి టెంట్లు ఏర్పాటు



మర్రిగూడ, మే03 (జనంసాక్షి)

ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులు ఎండ నుంచి ఉపశమనం పొందడానికి నిర్వాకులతో టెంట్లను ఏర్పాటు చేయించిన మర్రిగూడ తాసిల్దార్ బక్క శ్రీనివాస్, ధాన్యం కొనుగోలు కేంద్రాలలో నీడ మరియు త్రాగునీటి సౌకర్యాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని నిర్వాహకులను ఆదేశించారు, మ్యాచర్ వచ్చిన వడ్లను వెంటనే లారీలలో లోడ్ చేసి రైస్ మిల్లులకు తరలించాలని సూచించారు.



# పొలాలకు వెళ్లే బాట కబ్జా.. రైతుల ఆందోళన

## సుమారు 250 మంది రైతుల భవిష్యత్తు ప్రశ్నార్థకం!

## చట్టంలోని లుసుగులు తమకు చుట్టాలుగా మల్చుకున్న అక్రమార్కులు..

## సంఘంలో పెద్ద మనుషులుగా చలామనవుతు... రైతులను ముంచుతున్న పటేళ్లు

**మర్రిగూడ, మే 3 ( జనంసాక్షి)**

పొలాలకు వెళ్లే బాట కబ్జా..... రైతుల ఆందోళన, మర్రిగూడ మండలంలోని రాజపేట తండా గ్రామపంచాయతీ, వట్టిపల్లి రెవెన్యూ పరిధిలోని సర్వే నెంబర్ 280 గాడ్ డొంక నుండి సుమారు 200 మంది రైతులు పూర్వకాలం నుంచి తమ పొలాలకు వెళ్తున్నారు, కొంతమంది అక్రమార్కుల కన్ను ఈ దారి మీద పడి ఈ స్థలం తమదేనంటూ సంఘంలో పెద్దమనుషులుగా చలామణి అవుతున్న కొంతమంది పటేళు ,,... ఈ అక్రమాలకు తెలిపారు, చట్టంలోని లుసుగులు లను తమ చుట్టాలుగా మలుచుకుని, నకిలీ డాక్యుమెంట్లు సృష్టించుకుని దారిని కబ్జా చేసే ప్రయత్నం చేస్తున్నాడని రైతుల ఆరోపిస్తున్నారు, సంబంధిత అధికారులు కూడా ఈ పటేళ్లకే వత్తాసు పలకడం తో తీవ్ర విమర్శలకు దారి తీస్తుంది, అధికారులు రైతుల పక్షాన నిలబడతారా! లేక అక్రమార్కుల వెంబడి ఉంటారా? వేచి చూడాలి.

# మోడల్ స్కూల్ ఇంటర్మీడియట్ అడ్మిషన్లు ప్రారంభ

## మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ జి రాగిణి



**గుర్రంపోడు మే 03 (జనంసాక్షి)**

ఇంటర్మీడియట్ అడ్మిషన్లు తేదీలు ఖరారు. తెలంగాణ మోడల్ స్కూల్ ఇంటర్మీడియట్ అడ్మిషన్లు ప్రారంభం. అప్లికేషన్ తేదీలను సద్వినియోగం చేసుకోవాలి- ప్రిన్సిపల్ జి.రాగిణి.పదో తరగతి పాసైన విద్యార్థులు ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం అడ్మిషన్ల కొరకు తెలంగాణ మోడల్ స్కూల్ మే 5వ తేదీ నుండి 20వ తేదీ వరకు దరఖాస్తులు ఆన్లైన్ ద్వారా సేకరించబడుతుందని గుర్రంపోడు మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ జి.రాగిణి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థులందరూ ఈ అడ్మిషన్లను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. మే 5వ తేదీ నుండి 20వ తేదీ వరకు ఆన్లైన్లో అప్లికేషన్లు తీసుకోబడతాయని తెలిపారు..

# మండలంలోని ప్రజలు దొంగతనాల పట్ల అప్రమత్తంగా ఉండాలి:ఎస్సై పసుపులేటి మధు

గుర్రంపోడు:మే 03(జనంసాక్షి)



గుర్రంపోడు మండలంలోని ప్రజలు దొంగతనాల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎస్సై పసుపులేటి మధు తెలిపారు. శనివారం స్థానిక పోలీస్ స్టేషన్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. మండలంలోని ప్రజలు వారి గ్రామ పరిధిలోని దేవాలయాలలో విలువైన ఆభరణాలు గానీ హుండీలో డబ్బులు గానీ జాగ్రత్త చేసుకోవాలని, అదేవిధంగా వారి గ్రామాలలో మరియు దేవాలయాలలో కచ్చితంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకొని దొంగతనాలను నియంత్రించు కోవాలని తెలిపారు. అపరిచిత వ్యక్తుల మీద అనుమానం వస్తే పోలీసు శాఖ వారికి సమాచారం ఇవ్వాలని తెలియజేశారు.

# ద్విచక్ర వాహనం దగ్ధం..

చింతపల్లి,మే 03(జనం సాక్షి)

మండల పరిధిలోని క్రిష్టరాయనిపల్లి గ్రామంలో శుక్రవారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు ద్విచక్ర వాహనాన్ని దగ్ధం చేసిన సంఘటన చోటు చేసుకుంది, ఎస్సై యాదయ్య తెలిపిన వివరాల ప్రకారం కిష్టరాయనిపల్లి గ్రామానికి చెందిన మోర శ్రీరాములు, రోజు మాదిరిగానే గ్రామంలోని గ్రామపంచాయతీ ముందు వాహనాన్ని పార్కింగ్ చేసేవాడు , శుక్రవారం రాత్రి తన తండ్రి అయిన మోర రామచంద్రం బహిర్భూమికి బయటకు రాగా తన వాహనం తగలబడుతుండడం చూసి తన కుమారుడికి తెలిపాడు,వెంటనే అతను మంటలను ఆర్పేశాడు. వాహనం ను తగల పెట్టిన వ్యక్తుల మీద చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేయగా చింతపల్లి పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై యాదయ్య తెలిపారు....



# సిపిఐ పార్టీ ఖుదాభక్ష్ పల్లి నూతన గ్రామ శాఖ ఎన్నిక

## గ్రామ శాఖ కార్యదర్శి మేతరి యాదయ్య, సహాయ కార్యదర్శి యాట యాదగిరి

**మర్రిగూడ, మే 3 (జనంసాక్షి)**



సిపిఐ పార్టీ ఖుదాభక్ష్ పల్లి నూతన గ్రామ శాఖ ఎన్నిక,గ్రామ శాఖ కార్యదర్శి మేతరి యాదయ్య, సహాయ కార్యదర్శి యాట యాదగిరి ఎన్నికయ్యారు, శనివారం సిపిఐ ఖుదాభక్ష్ పల్లి గ్రామ శాఖ జరిగింది, దీనికి ముఖ్య అతిథిగా మండల కార్యదర్శి ఈదుల బిక్షం రెడ్డి, సహాయ కార్య దర్శి బూడిద సురేష్, పాల్గొని మాట్లాడుతూ గ్రామం లో పార్టీ బలోపేతం చేస్తూ నూతన నిర్మాణం చేయాలని,ప్రజల సమస్యల పైన అనునిత్యం ప్రజల కోసం పని చేయాలని కోరారు అనంతరం నూతన గ్రామ శాఖ ఎన్నుకోవడం జరిగింది దీనికి ఏకగ్రీయంగా గ్రామ కార్యదర్శిగా మేతరి యాదయ్య, సహాయ కార్యదర్శి యట యాదగిరి ని ఎన్ను కోవడం జరిగింది వీరికి గ్రామ శాఖ విప్లవ శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ శిరగోని బలరాం, పున్నం లక్ష్మయ్య, రాపోతు ముతయ్య, ఏఐఎస్ఎఫ్ మండల కార్య దర్శి ఇస్కిళ్ల మహేందర్, ఏఐవైఎఫ్ మండల సహాయ కార్య దర్శి పొట్ట అశోక్, ఐతగోని కృష్ణయ్య,పొట్ట యాదగిరి, శ్రీనివాస్, శేఖర్, రామలింగం, వెంకటేష్, శంకర్, కుమార్, రాము, పవన్ తదితరులు పాల్గొన్నారు...

# ఈ నెల 9న బి.ఎన్.రెడ్డి స్థూపావిష్కరణ సభను జయప్రదం చేయండి

○ వరి కొప్పుల వెంకన్న... ఎం సి పి ఐ యూ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు..



తుంగతుర్తి మే 3 (జనంసాక్షి)
ఈనెల 9న మండల కేంద్రంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు ఎం సిపిఐ యూ పోలిటి బ్యూరో బ్యూరో సభ్యులు ఎర్ర జెండా ముద్దుబిడ్డ కామ్రేడ్ భీమిరెడ్డి నరసింహారెడ్డి మాజీ ఎంపీ 17వ వర్ధంతి సందర్భంగా తుంగతుర్తి మండల కేంద్రంలో జరిగే స్తూపావిష్కరణ సభను జయప్రదం చేయగలరని పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వరికుప్పల వెంకన్న అన్నారు. శనివారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తుంగ తుర్తి మండలం కరిరాల కొత్తగూడెం గ్రామంలో ధనిక భూస్వామ్య కుటుంబంలో జన్మించిన బి.యన్ రెడ్డి చిన్న వయసులో ఎర్రజెండా చేతబట్టి పేద ప్రజల కోసం పోరాటం చేశారని అన్నారు. ఎమ్మెల్యేగా ఎంపీగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను చట్టసభల్లో గల మెత్తడని అన్నారు పార్లమెంట్ అసెంబ్లీలలో ప్రజల కోసం నిత్యం పోరాటాలు నిర్వహించి శ్రీరామ్ సాగర్ రెండో దశ కాలువను సాధిం చడంతోపాటు రామన్నపేట నుండి నడికుడి వరకు రైలు మార్గాన్ని సాధించిన గొప్ప పోరాట యోధుడు అని అన్నారు ఆ పోరాట వీరుడి స్మారకార్థం తుంగతుర్తి మండల కేంద్రంలో వర్ధంతి సభలో స్థూపావిష్కరణ చేసుకోవడం హర్షించదగ్గ విషయం అని అన్నారు ఈ సభకు పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ మద్దికాయల అశోక్ ఓంకార్ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ గాదగోని రవి స్థానిక శాసనసభ్యులు మందుల సామెల్ తో పాటు మాజీ శాసనసభ్యులు వామపక్ష పార్టీల నాయకులు హాజరవుతున్నారని తెలిపారు. కావున ప్రజలు ప్రజాతంత్ర వాదులు భీమి రెడ్డి గారి అభిమానులు అనుచరులు సహచరులు హాజరై స్థూపావిష్కరణ సభను జయప్రదం చేయగలరని కోరారు. ఈ సమావేశంలో తుంగతుర్తి డివిజన్ కార్యదర్శి నలుగురి రమేష్ అర్వపల్లి మండల కార్యదర్శి వేముల పెద నర్సయ్య పార్టీ నాయకులు సందుపట్ల పవన్ కళ్యాణ్ నరసయ్య రాములు తదితరులు పాల్గొన్నారు.



## సొంత ఖర్చులతో పైపులకు మరమ్మతులు చేయించిన దాయం ఝాన్సీ రాజిరెడ్డి

**తుంగతుర్తి, మే 3,(జనంసాక్షి):**
తమ కాలనీలో మంచినీరు రావడంలేదని అధికారులకు పలుమార్లు విన్నవించిన పట్టించుకోకపోవడంతో ఈ విషయాన్ని జిల్లా కాంగ్రెస్ నాయకురాలు గాయం ఝాన్సీ రెడ్డి దృష్టికి తీసుకు వెళ్లడంతో వెంటనే స్పందించి మరమ్మత్తులకు తన వంతు ప్రయత్నం చేసింది. మండల పరిధిలోని వెంపటి ఎస్సీ కొత్త కాలనీలో గత కొన్ని నెలలుగా మంచినీళ్ల కోసం వేసిన పైప్ లైన్ శిథిలావస్థకు చేరుకొని మరమ్మతులకు నోచుకోపోవడంతో మంచినీరు సప్లై కావడం లేదు. దీంతో ఈ విషయాన్ని పంచాయతీ మండల సంబంధిత అధికారులు,గ్రామ సెక్రెటరీ తో పాటు ఈ విషయాన్ని గ్రామంలో ఉన్న జిల్లా కాంగ్రెస్ నాయకురాలు దాయం ఝాన్సీ రాజిరెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. దీంతో ఆమె ఈ విషయాన్ని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. అప్పటి వరకు తాత్కాలికంగా తన సొంత ఖర్చులతో కాలనీకి వెళ్లే పైప్ లైన్ తవ్వించి మరమ్మత్తులు చేయించారు. దీంతో కాలనీవాసులు ఆమెకు కృతజ్ఞతలు తెలిపారు.



## మున్సిపాలిటీ ఆధ్వర్యంలో ప్లాస్టిక్ వాడకం పై అవగాహన కార్యక్రమం

○ రహదారి ఆక్రమిస్తే.. పాదాచారుల ప్రాణాలు కోల్పోతారు

○ ప్లాస్టిక్ నిషేధించండి క్లాత్ బ్యాగులు వాడండి

**మణుగూరు, మే 03 (జనంసాక్షి):**
ప్రధాన రహదారిని ఆక్రమించి వ్యాపారాలు చేయరాదని, ప్లాస్టిక్ ను పూర్తిగా నిషేధించాలని మణుగూరు మున్సిపల్ కమిషనర్ ప్రసాద్ అన్నారు. శనివారం ఛాంబర్ ఆఫ్ కామర్స్ భవనం నందు వ్యాపారస్తులకు ప్లాస్టిక్ వినియోగం రహదారి ఆక్రమణలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... మణుగూరులో ఒకటే ప్రధాని రహదారి ఉండటం వల్ల దుకాణాదారుల ముందు చిరు వ్యాపారులు తోపుడు బండ్లు పెట్టడం వల్ల ట్రాఫిక్ సమస్యలు తలెత్తి ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని తెలిపారు , మండల పరిధిలో చెత్తాచెదారం కంటే ప్లాస్టిక్ వినియోగం ఎక్కువగా ఉంటుంది. డంపింగ్ చేసే చోట కూడా ప్లాస్టిక్ బ్యాగులు గాలికి ఎగిరిపోతున్నాయి. ప్లాస్టిక్ బ్యాగుల వినియోగం తగ్గించి పేపర్, క్లాత్ బ్యాగుల వినియోగం పెంచాలన్నారు. వ్యాపారస్తులు చిరు వ్యాపారులు పట్టణ ప్రజలు అందరూ కలిసి సహకరిస్తేనే ఈ ప్లాస్టిక్ నిషేధించవచ్చు అన్నారు. భవిష్యత్తులో ప్లాస్టిక్ వల్ల ఎన్నో అనర్ధాలు అనారోగ్య సమస్యలు తలెత్తుతాయన్నారు. రహదారికి ఇరువైపులా ఉన్న సైడ్ కాలువలు ఆక్రమించి వ్యాపారస్తులు గాని చిరు వ్యాపారాలు గాని ముందుకు రాకుండా జాగ్రత్త పడాలన్నారు. సైడ్ కాలువుల పై రేకుల షెడ్లు, నిర్మాణాలు చేపట్టడం వల్ల పాదాచారులకు ఇబ్బందికరంగా ఉంటుందన్నారు. రోడ్డు ఆక్రమణ విషయంలో ప్లాస్టిక్ వాడకం తగ్గించే దిశగా అందరి సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమం లో తహసీల్దార్ ఇమ్మానియేల్,డీఎస్పీ రవీందర్ రెడ్డి,మణుగూరు చాంబర్ ఆఫ్ కామర్స్ సెక్రటరీ దండా రాధాకృష్ణ మున్సిపాలిటీ సిబ్బంది, వ్యాపారస్తులు, చిరు వ్యాపారస్తులు స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.





## కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కులు పంపిణీ

**ఖమ్మం, (జనంసాక్షి):**
ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 42వ డివిజన్ లో మంజూరైన కళ్యాణ లక్ష్మి షాది ముబారాక్ చెక్కులను లబ్దిదారుల కుటుంబాలకు కార్పొరేటర్ పాకాలపాటి విజయనిర్మల శేషగిరి పంపిణీ చేశారు. రాష్ట్ర వ్యవసాయ సహకార చేనేత శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు క్యాంపు కార్యాలయంలో చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పేద ప్రజలకు అండగా ఉండేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని అన్నారు. రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి నేతృత్వంలో ఎన్నో సంక్షేమ పథకాలను పేద ప్రజల స్పందిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు పాకలపాటి శేషగిరి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కేజీబీవీ బాలికలకు వేసవి శిక్షణ శిబిరం

భూదాన్ పోచంపల్లి, మే 3(జనం సాక్షి):
కేజీబీవీలో చదువుతున్న బాలికలకు వేసవిలో ఉచిత శిక్షణ కోసం జిల్లా విద్యాశాఖ ఏర్పాట్లు చేస్తుంది. పెయింటింగ్, డాన్స్, మ్యూజిక్, కంప్యూటర్ స్కిల్స్, స్పోకెన్ ఇంగ్లీష్, యోగ, స్పీడ్ మాథ్స్, ఇండోర్, అవుట్ డోర్ ఆటలు వేసవి శిక్షణ శిబిరంలో నేర్పించనున్నారు. దీనికోసం యాదాద్రి భువనగిరి జిల్లా భూదాన్ పోచంపల్లి మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ విద్యాలయాన్ని ఎంపిక చేశారు. శిక్షణ ఈ నెల 5 నుంచి 20 వరకు కొనసాగనుంది. విద్యార్థులకు ఉచిత వసతి సౌకర్యం కల్పిస్తారు. రెసిడెన్షియల్ పద్ధతిలో జరిగే ఈ శిక్షణకు జిల్లాలోని 6 నుంచి 9 తరగతి వరకు చదువుతున్న ఆసక్తి ఉన్న కేజీబీవీ బాలికలు శిక్షణకు హాజరు కావచ్చు ఈనెల 4వ తేదీ వరకు శిబిరంలో పేర్లు నమోదు చేసుకోవచ్చని డీఈవో కే.సత్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు.



## విజయవంతంగా జరిగిన ఉచిత మెడికల్ క్యాంపు

ఖమ్మం, (జనంసాక్షి):
ప్రభుత్వ రంగంలో వైద్య సేవలను పెంచాలని విద్యా, వైద్యం రంగాలను పూర్తిగా ప్రభుత్వ పరం చేయాలని ప్రముఖ డాక్టర్ సి భారవి, బీవీకే ట్రస్ట్ మేనేజర్ వై శ్రీనివాసరావు కోరారు. శనివారం మంచికంటి పంక్షన్ హాల్ లో సిపిఎం పార్టీ ఖమ్మం టూ టౌన్ కమిటీ, మరియు బోడేపూడి విజ్ఞాన కేంద్రం ( బీవీకే) ఆధ్వర్యంలో జరిగిన జరిగిన నెల నెలా ఉచిత మెడికల్ క్యాంపులో వారు మాట్లాడారు. రాబోయే కాలంలో ప్రతినెల ఒక స్పెషలిస్ట్ డాక్టర్ తో ఉచితంగా వైద్య సేవలు అందిస్తామని, ప్రతి నెలా వేలాది రూపాయలు విలువ చేసే టెస్ట్ లు, మందులు ఉచితంగా పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. వైద్య రంగానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బడ్జెట్లో అధిక నిధులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ప్రతి మనిషి ఆరోగ్యంగా వుండాలంటే సరియైన ఆహారం తీసుకోవాలి అని, అలాగే వ్యాయామం కూడా జీవితంలో ఒక భాగంగా చేసుకోవాలి అని కోరారు. తిరిగి వచ్చే నెల జూన్ 7న మెడికల్ క్యాంపు నిర్వహిస్తున్నట్లు బోడెపుడి విజ్ఞాన కేంద్రం జనరల్ మేనేజర్ వై శ్రీనివాసరావు తెలిపారు. బీపీ , షుగర్ , చెవి ముక్కు, గొంతు మరియు దంత వైద్య సేవలు అందించి నెలకు సరిపడా మందులు పంపిణీ చేశారు. గత ఏడు సంవత్సరాలుగా ఖమ్మం నగరంలో నడుస్తున్న ఏకైక మెడికల్ క్యాంప్ ఇదే అని వారు తెలిపారు. కార్యక్రమంలో ప్రముఖ వైద్యులు డాక్టర్ రావెళ్ల రంజిత్, డాక్టర్ కొల్లి అనుదీప్, డాక్టర్ జి.రాజేష్ , దంత వైద్యులు డాక్టర్ రష్మీ దుర్గ. , డాక్టర్ జెట్ల రంగారావు., డాక్టర్ పి సుబ్బారావు వైద్య సేవలు అందించారు. మెడికల్ క్యాంపు నిర్వాహకులు సిపిఎం నాయకులు ఎం సుబ్బారావు, మాదినేని రమేష్ బోడపట్ల సుదర్శన్, జే వెంకన్న బాబు, పి వాసు, శెట్టి రవీందర్, గుమ్మడి భిక్షం, శ్రీమన్నారాయణ వాసిరెడ్డి వీరభద్రం, సామినేని నాగేశ్వరరావు, పుల్లయ్య, పగడాల నాగేశ్వరరావు, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# వేసవి క్రీడా శిక్షణ శిబిరం



**భద్రాచలం మే 0 3 (జనంసాక్షి)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జిల్లా యువజన క్రీడల శాఖ ఆధ్వర్యంలో పలు ప్రాంతాలలో వేసవి శిక్షణా శిబిరాలను ప్రారంభించారు. అందులో భాగంగా శనివారం జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్షులు డా. యుగంధర్ రెడ్డి, జిల్లా అథ్లెటిక్ సెక్రటరీ మహేందర్, జిల్లా కోచ్ నాగేంద్ర, భద్రాచలం కోచ్ గిరి ప్రసాద్ చేతుల మీదుగా భద్రాచలం జూనియర్ కాలేజ్ గ్రౌండ్ నందు శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా ఒలంపిక్ అధ్యక్షులు డా. యుగంధర్ రెడ్డి మాట్లాడుతూ విద్యతోపాటు క్రీడలు కూడా ప్రతి ఒక్కరికి అవసరమని క్యాంపును ప్రతి క్రీడాకారులు శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. క్రీడలలో రాణించి ఎంతోమంది రాష్ట్ర, జాతీయ, అంత ర్జాతీయ స్థాయిలో రాణించి పేరు తెచ్చుకున్నారు. ఇదే తరహాలో చివరలో పాల్గొన్న ప్రతి ఒక్కరూ విద్యతోపాటు క్రీడలను కూడా తల్లిదండ్రులు ప్రోత్సహిం చాలన్నారు. ఈ కార్యక్రమంలో అథ్లెటిక్ అసోసియేషన్ సెక్రటరీ కే మహేందర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఈరోజు నుండి భద్రాచలం జూనియర్ కాలేజ్ గ్రౌండ్ నందు ఏర్పాటుచేసిన వేసవి శిక్షణ శిబిరాన్ని వినియోగించుకోగలరని తెలియజేశారు. సీనియర్ అథ్లెటిక్ ఎస్.కె అమ్రిన్, బి పృద్వీక పవన్ సంజయ్ లను అభినందించారు. ఈ కార్యక్రమంలో సమ్మర్ క్యాంప్ ఇంచార్జ్ జే గిరి ప్రసాద్, బిపిఎల్ స్కూల్ పిఈటి దుర్గారావు, పిఈటి బాబురావు తదితరులు పాల్గొన్నారు.



## బహుమతిగా వచ్చిన రూ.25వేలతో అనాథశ్రమానికి నిత్యావసర సరుకులు అందజేసిన విద్యార్థి

చౌటుప్పల్, మే 3(జనం సాక్షి):

పట్టణ కేంద్రంలని ట్రినిటీ హైస్కూల్ పదో తరగతి విద్యార్థి ఆర్ల మనోజ్ కుమార్ 576 మార్కులు సాధించి మండలం మొదటి ర్యాంకు రావడంతో పాఠశాల యాజమాన్యం మనోజ్ కుమార్‌కు రూ.25 వేల రూపాయలు బహుమతిగా అందజేశారు. కాగా, ఉదార స్వభావం కలవాడైన మనోజ్ కుమార్ బహుమతిగా వచ్చిన 25 వేల రూపాయలను స్థానిక అమ్మానాన్న అనాథాశ్రమంకు నిత్యావసర సరుకులు ఆశ్రమ నిర్వాహకులు గట్టు శంకర్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో మనోజ్ కుమార్ తల్లిదండ్రులు ఆర్ల జంగయ్య ,మంజుల వినయ్ కుమార్ ,స్నేహ ,ట్రినిటీ స్కూల్ చైర్మన్ కే వి బి కృష్ణారావు ,ప్రిన్సిపాల్ డాక్టర్ ఉజ్జిని మంజుల, ఆశ్రమ నిర్వాహకులు గట్టు శంకర్ పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి సహకారంతో
# సమస్యలు పరిష్కారం
**• మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య**

**చౌటుప్పల్, మే 3(జనంసాక్షి):**

మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సహకారంతో చౌటుప్పల్ పట్టణంలో నెలకొన్న సమస్యలు పరిష్కరిస్తున్నట్లు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య అన్నారు. మున్సిపల్ పరిధిలోని లక్కారంలో హెచ్ఎండిఎ నిధులతో మంజూరైన సీసీ రోడ్డు పనులను శనివారం ఆయన ప్రారంభించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటిలో ఉన్న ఎలాంటి సమస్య అయిన ఎమ్మెల్యే సహకారంతో దశలవారిగా పరిష్కరిస్తున్నట్లు తెలిపారు.ఈ వేసవిలో త్రాగునీటి సమస్యకు రాకుండా మిషన్ భగీరథ పథకం ద్వార ఎక్కువ నీటిని తరిలించేందుకు సంబంధిత అధికారులకు ఎమ్మెల్యే ఆదేశాలు జారీ చేశారని అన్నారు.ఈకార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి,మాజీ కౌన్సిలర్ కొయ్యడ సైదులు, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బోయ దేవేందర్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సుర్వి నర్సింహగౌడ్, శాధిఖాన చైర్మన్ కరీం, మాజీ సర్పంచ్ పాశం సంజయ్ బాబు, కంచరకుంట్ల రాంరెడ్డి, గుండేబోయిన రవికుమార్, లందగిరి భీమయ్య, గుండెబోయిన నర్సింహ, ఐలయ్య, పాశం శ్రీను, లందగిరి యాదయ్య, బద్రి బాలరాజు, ఎర్ర శంకర్ ,రేఖ మల్లేష్, ఎజాజ్ పాష, ఆముదాల సత్యనారాయణ, పాలెం సుమన్ గౌడ్, దొమ్మాటి దయాకర్ రెడ్డి, గోపనబోయిన మహేష్ యాదవ్, మార్కెట్ కమిటి డైరెక్టర్ పబ్బు శ్రీకాంత్, కామిశెట్టి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.





# శిల్పా మరణం బాధాకరం
**సీపీఎం కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని.**

**ఖమ్మం రూరల్, మే 03 (జనంసాక్షి):** మండలంలోని ఆరెకోడు గ్రామానికి చెందిన తిప్పసముద్రం శిల్ప అనారోగ్యంతో చిన్న వయసులో మరణించడం చాలా బాధాకరమని సీపీఎం కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం అన్నారు. మండలంలోని ఆరెకోడు గ్రామంలో తిప్పసముద్రం శిల్ప దశదిన కర్మ సందర్భంగా శనివారం శిల్ప చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా శిల్ప భర్త ప్రజాశక్తి ఫోటోగ్రాఫర్ వెంకటరమణకు తన సానుభూతి తెలిపారు.మనోధైర్యాన్ని కలిగి ఉండాలని, ఇద్దరి పిల్లలను ఉన్నత చదువులు చదివించాలని సూచించారు. వారి కుటుంబానికి పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందన్నారు...

**అద్దంకి తిరపతమ్మకు నివాళి..**

మండలం కాచిరాజు గూడెం గ్రామంలో ఇటీవల మృతి చెందిన మాజీ సర్పంచ్ అద్దంకి తిరుపతమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.వారి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. తిరుపతమ్మ భర్త మాజీ సర్పంచ్ తిరుమలయ్యతో సంభాషించారు.వారి కుటుంబానికి పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి,పోతినేని సుదర్శన్ రావు,మండల కార్యదర్శి ఉరడీ సుదర్శన్ రెడ్డి,సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు యర్రా శ్రీను,జిల్లా కమిటీ సభ్యులు నంద్ర ప్రసాద్,నాయకులు ఆర్.ప్రకాష్,నందిగామ కృష్ణ,పీ.మోహన్ రావు,పొన్నం వెంకట రమణ,కారుమంచి గురవయ్య,పొన్నం భాస్కర్,పొన్నం మురళి, జక్కంపూడి కృష్ణ,పాపిట్ల సత్యనారాయణ,పద్మనాభుల సుధాకర్ రావు, సిలువేరు సత్యనారాయణ,సిలువేరు వెంకన్న, నాగేశ్వరరావు, మునిగంటి యాదగిరి,నవ తెలంగాణ సిబ్బంది కొత్తపల్లి శ్రీనివాస్ రెడ్డి, గుమ్మడి నరసయ్య, వీరేష్,ఉపేందర్,ఏపూరి వర కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అనంతగిరి అయ్యప్ప ఆలయానికి అవార్డుతో దక్కిన గౌరవం

**కోదాడ,జనంసాక్షి:**



అనంతగిరి మండల కేంద్రంలోని అయ్యప్ప దేవాలయానికి అరుదైన గౌరవం దక్కింది. అఖిలభారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి జాతీయ కమిటీ ఆధ్వర్యంలోని అయ్యప్ప దేవాలయాలలో సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పడి పూజలు, హోమాల కార్యక్రమాల అమలులో అనంతగిరి దేవాలయం ముందంజలో ఉండడంతో ఆలయానికి మెమొంటో అవార్డులను శనివారం హైదరాబాద్ కొత్తపేటలోని బాబు జగ్జీవన్ రామ్ భవన్ లో అందించారు. ఈ అవార్డుల సత్కారంలో జాతీయ అధ్యక్షులు రాజేష్ పాండే గురుస్వామి, కేశవ గురుస్వామి, రాంప్రసాద్ గురుస్వామి, నాయిని వెంకన్న గురుస్వామి, యరసాని కుమార్ ,వీరబాబు తదితరులు పాల్గొన్నారు.



## వాసవి క్లబ్స్ గవర్నర్ కొత్త వెంకటేశ్వరావు పలు సేవా కార్యక్రమాలు

ఖమ్మం, (జనం సాక్షి):

వాసవి క్లబ్ గవర్నర్ వి ఎన్ గోల్డెన్ కే సి జి ఎఫ్ కొత్తా వెంకటేశ్వరరావు, జయలలిత పెండ్లి రోజు సందర్భంగా శనివారం శ్రీ కన్యకా పరమేశ్వరి దేవాలయంలో వారి దంపతులకు ఆశీర్వచనం అనంతరం ఆర్యవైశ్య సంఘం ఆఫీసులో జిల్లా క్యాబినెట్ తరఫున గవర్నర్ దంపతులకు సన్మానం నిర్వహించారు. అనంతరం గవర్నర్ దంపతుల చేతుల మీదుగా పదవ తరగతి పరీక్షలలో అత్యున్నత మార్కులు సాధించిన ఐదుగురు విద్యార్థులకు వెయ్యి రూపాయల చొప్పున స్కాలర్షిప్లను అందించి ఆ తర్వాత గాంధీచౌక్ లో మజ్జిగ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా క్యాబినెట్ గోళ్ళ రాధాకృష్ణమూర్తి, గుంటుపల్లి దివాకర్ గుప్తా, మాశెట్టి వరప్రసాద్, ఐఇసి ఆఫీసర్స్ వి ఎన్ గుమ్మడవెల్లి శ్రీనివాస్, ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు వసుమర్తి చందర్రావు, రీజియన్ చైర్మన్ కొత్తూరు రమేష్, కొంకిమళ్ళ మృత్యుంజయ రావు, బూర్లె పుల్లారావు, యర్రం రామకృష్ణ కడవెండి విశ్వనాథ్ గుప్తా, క్లబ్ అధ్యక్షులు పసుమర్తి రామ్మోహన్రావు, ఆకుల సతీష్, వెచ్చా హరిబాబు, ఆత్మకూరు రామారావు, సుగల శ్రీహరి, కొదుమూరి మోహన్ రావు, రాయపూడి జయరాం, వేముల శశికళ, బుద్ధా శ్రీదేవి, గన్నారపు వాసవి,కొదుమూరి భద్రయ్య వల్లాల యుగంధర్, రాయపూడి రవికుమార్, యడమకంటి రామారావు, బిక్కుమల్ల ప్రదీప్ కుమార్, సోమా రవీందర్, అన్ని క్లబ్బుల కార్యవర్గాలు వాసవీయన్ సోదరులు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రజా పాలనలో నిరుపేద ప్రజలకు న్యాయం జరగట్లేదు

**- ఇందిరమ్మ ఇల్లులు అర్హులకు కేటాయించాలి**

**- బీజేపీ మండల అధ్యక్షులు తాటికొండ శ్రీనివాస్ చారి**

ఆళ్లపల్లి మే03( జనంసాక్షి)



ప్రజా పాలనలో నిరుపేద ప్రజలకు న్యాయం జరగట్లేదని బీజేపీ మండల అధ్యక్షులు తాటికొండ శ్రీనివాస్ చారి అన్నారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని మర్కోడు గ్రామపంచాయతీ పెద్దూరు గ్రామంలోని బైరగోని లక్ష్మి ఇంటిని పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ... కనీస సౌకర్యాం లేని నిరుపేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇల్లులు మొదటి విడతలో ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎన్నికల ముందు నిరుపేదలు పూరి గుడిసె ఉన్నటువంటి వారిని ఎంపిక చేసి ఇందిరమ్మ ఇల్లు ఇస్తామని హామీ ఇచ్చారని, తీరా ఆ విధంగా కనిపించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. వర్షాకాలం తడుస్తూ ఎండాకాలం ఎండుతూ ఉండాల్సి వస్తుందని ఆ కుటుంబం ఆందోళన చెందుతున్నాయి. ఇప్పటికైనా సరైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇల్లు. మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

# ఆపరేషన్ కాగార్ ను ఆపాలి - సిపిఎం

## ప్రశ్నించే వారిని భయపెట్టడం, చంపడమే మోడీ సర్కార్ లక్ష్యమా

**పెనుబల్లి, మే 3(జనంసాక్షి)**
ఆపరేషన్ కాగార్ ఆపివేసి మావోయిస్టులతో కేంద్రంప్రభుత్వం శాంతి చర్చలు జరపాలి. డిమాండ్ చేస్తూ సిపిఎం - ప్రజా సంఘాలు ఆధ్వర్యంలోశనివారం లంకపల్లి గ్రామంలో రాస్తారోకో, నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు,ఈ సందర్భంగాసి పి ఎం జిల్లా కమిటీ సభ్యులు చలమాల విఠల్ మాట్లాడుతూ, దోపిడీ వర్గాలకు మావోయిస్టులు వ్యతిరేకంగా ఉన్నారని, అందుకే కేంద్ర ప్రభుత్వం వారిపై అణచివేత చర్యలకు పూనుకుంటుందనిఅన్నారు, ఆదివాసీ ప్రాంతాల్లో పోలీస్ క్యాంపులు ఏర్పాటు చేసి, సుమారు 25 వేల మిలటరీ దళాలను దించి, ఆదివాసీల ప్రాణాలను తీస్తున్నటువంటి ఘటనలు ఎన్నో ఉన్నాయని, కేంద్ర ప్రభుత్వం ఆపరేషన్ కాగా ర్ తక్షణమే నిలుపుదల చేసి, మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలనిఅన్నారు, ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జాజిరి శ్రీనివాసరావు మాట్లాడుతూ, మావోయిస్టుల పోరాటాన్ని సామాజిక కోణంలో చూడాలని, ప్రజాస్వామ్య దేశంలో ఇంత నిరంకుశం చేయటం సబబు కాదని, గిరిజనుల



ప్రాణాలు హరిస్తున్న ఆపరేషన్ కగారును తక్షణమే నిలుపుదల చేయాలని, ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి గాయంతిరపతి రావు మాట్లాడుతూ, ఆర్.ఎస్.ఎస్. చెప్పేది ఒకటి చేసేది ఒకటి అని, ఆపరేషన్ కగారు పేరుతో దండకారణ్యంలో 25వేల మంది భద్రతా బలగాలను పంపించడం ఎంతవరకు సమంజసం అని ఆయన అన్నారు, అడవుల్లో ఉన్న ఆదివాసి మహిళలపై లైంగిక దాడులు, పురుషులను చిత్రహింసలకు గురి చేస్తున్నారని, ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి చిమటవిశ్వనాథం, సిపిఎం నాయకులు గుడిమెట్ల బాబు, పోతిని బుచ్చయ్య, చిలక రమణ, పోతేనీ కొరయ్య, సరస్వతి, పద్మ, హనుమంతరావు తదితరులు నాయకత్వం వహించారు.

# ప్రజాపోరాటాలలో పోతర్ల ప్రసాద్ పాత్ర శ్లాఘనీయం

## మాణిక్యారం సంస్మరణ సభ



**కారేపల్లి,ఏప్రిల్03(జనంసాక్షి) :**
ప్రజాపోరాటాలలో అమరజీవి మున్సిపల్ వర్కర్స్‌యూనియన్(సీఐటీయు) నాయకులు పోతర్ల ప్రసాద్ పాత్ర శ్లాఘనీయమని సీపీఐ(ఎం)జిల్లాకమిటీ సభ్యులు కొండెబోయిన నాగేశ్వరరావు, మండల కార్యదర్శి కే.నరేంద్రలు అన్నారు. పోతర్ల ప్రసాద్ సంస్మరణ కార్యక్రమంలో శనివారం కారేపల్లి మండలం మాణిక్యారంలో జరిగింది. ప్రసాద్ చిత్రపటానికి నాయకులు పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈసందర్భంగా జరిగిన కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ మున్సిపాలిటి కార్మికుడిగా కార్మికుల సమస్యలపై పోరాటాలతో ఖమ్మం టూటౌన్ పరిధిలో ప్రజాసమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేశారన్నారు. చిన్నతనం నుండి దోపిడికి వ్యతిరేకంగా పోరాడే తత్వం కల్గిన ప్రసాద్ తుదివరకు అదే మార్గాన్ని అనుసరించి ఆదర్శంగా నిలిశారని కొనియాడారు. రాజకీయం కార్పొటికరణ దిశగా నడుస్తుందని, చట్ట సభలో కార్పొరేట్ సంస్థల ప్రతినిధులతో నిండిపోతున్నాయన్నారు. ఎన్నికలలో రూ.కోట్లు ఖర్చు చేసిన వారు పేదల సమస్యలపై పనిచేయరన్నారు. పేదలకు అండగా ఉంటూ వారి సమస్యలపై పోరాడేది ఎర్రజెండాలే అని అన్నారు. ఎర్రబాటలో పోతర్ల ప్రసాద్ నెలకొరిగారని, ఆయన ఆశించిన సమాజ స్థాపనకు కృషి చేద్దామన్నారు. ప్రసాద్ భార్య ఏకమ్మ, తల్లి సూరమ్మ, తండ్రి రాములు ను నాయకులు ఓదార్చారు. ఈకార్యక్రమంలో సీపీఐ(ఎం) నాయకులు కరపట్టి సీతారాములు. వడ్డూరి వీరబాబు, కల్తి రామచంద్రయ్య, కొండబోయిన ఉమావతి, మాజీ సర్పంచ్ భూక్య రంగారావు,సొసైటీ మాజీ డైరక్టర్ అడపా పుల్లారావు, వివిధ పార్టీల నాయకులు మేకల వీరన్న, కొర్లపాటి కఅష్ణమూర్తి, ధరావత్ వికాస్, ధరావత్ కిషన్, బత్తుల బాబు, చాగంటి వెంకటేశ్వర్లు, భూక్యచాంది, లింగయ్య, కోటేశ్వరరావు, గోపాలు తదితరులు ఉన్నారు

# కారేపల్లి సీఎస్‌పీలో చేతివాటం

## డ్వాక్రా మహిళల పైకం స్వంత ఖాతాకు జమ

### అలస్యంగా వెలుగులోకి..

**కారేపల్లి,ఏప్రిల్03(జనంసాక్షి) :**
కారేపల్లిలోని ఓ సీఎస్‌పీలో చేతివాటం పరంపర సాగుతున్నాయి. డ్వాక్ర మహిళలు, వృద్ధులే లక్ష్యంగా సీఎస్‌పీలో అక్రమాలకు సాగిస్తున్నారు. కారేపల్లికి చెందిన స్వయం సహాయ సంఘ సభ్యురాలు తమ సంఘం అప్పు ఖాతాలో 18.03.2023న రూ.25 వేలు జమ చేసింది. దానికి సంబంధించి సిఎస్‌పీ నిర్వాహకులు మాన్యూవల్ రశీదు ఇచ్చారు. దీంతో తమ అప్పు ఖాతాలో జమ అయ్యాయని మహిళ స్వయం సహాయక సంఘ సభ్యులు భావించారు. తమ సంఘం ఖాతా పుస్తకంలో రూ.25 వేలు జమరాసుకున్నారు. ఈక్రమంలో సంఘం ఖాతా పుస్తకంలో బ్యాంకు లో తీసుకున్న లోన్ తీరినట్లుగా చూపుతుండగా, బ్యాంకులో మాత్రం ఇంకా రూ.25 వేలు కట్టాలని చూపుతుంది. దీంతో సంఘం సభ్యులు తాము దాచుకున్న రశీదులను పరిశీలించగా సీఎస్‌పీలో జమ చేసిన రశీదులో తేడా కనిపించింది. తాము రూ.25 వేలు జమ చేస్తే దానిలో సీఎస్‌పీ నిర్వాహకురాలు కేవలం రూ.5వేలు మాత్రమే జమ చేసింది. దీంతో సంఘ సభ్యులు సీఎస్‌పీ నిర్వాహకురాలి నిలదీశారు. దీంతో అక్రమాల బండారం బయటపడింది. దీంతో రూ.20వేలను




సంఘం ఖాతాలో జమ చేసింది. దానికి సంబంధించి వడ్డీ మిగలటంతో దానిని కూడా కట్టాలని సంఘ సభ్యులు డిమాండ్ చేయటంతో చేసేది లేక దానిని కట్టి సర్ధుబాటు చేసుకున్నారు. దీనికి సంబంధించి బ్యాంకు మేనేజర్ కు సంఘం సభ్యులు పిర్యాదు చేశారు.



# ప్రధాని నరేంద్ర మోడీ చిత్ర పటానికి పాలాభి షేకం

**పెనుబల్లి, మే 3(జనంసాక్షి)**
బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఆదేశానుసారం జనగణనలో భాగంగా కులగణన నిర్వహించాలని కేంద్ర క్యాబినేట్ తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తూ, మోడీ క్యాబినెట్ కు ధన్యవాదాలు తెలుపుతూ భారతీయ జనతా పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు పిలుపుమేరకు శనివారం పెనుబల్లి మండల భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు బొర్రా నరసింహారావు ఆధ్వర్యంలో నరేంద్ర మోడీ చిత్రపటానికి వి ఎం బంజర్ రింగ్ సెంటర్ లొ పాలాభిషేకం చేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఈ వి రమేష్ , జిల్లా అధికార ప్రతినిధి పడిగల మధు సూ దన్ ,జిల్లా కౌన్సిలర్ ఓరుగంటి రాము , నాయుడు గోవర్దన్ ,ఎస్సీ మోర్చా మండల అధ్యక్షులు పేర్ల మహేష్ , గాయం నాగరాజు , సత్యనారాయణ రెడ్డి , కోటా సుధాకర్ ,రామారావు ,కిరణ్ కె. మధన్ మోహన్ , ఎ. వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# మే 5 న భువనగిరి లో పీపీటీ ప్రతిభ ప్రవేశ పరీక్ష

**భువనగిరి టౌన్, మే 3(జనం సాక్షి)**
"పీపుల్స్ ప్రోగ్రెసీవ్ ట్రస్ట్ " (PPT) ఆధ్వర్యంలో హైదరాబాదులోని ప్రగతి నగర్ లో అత్యున్నత ప్రమాణాలతో అనాథ , పాక్షిక అనాథ మరియు నిరుపేద కుటుంబాల పిల్లలకు ఉచిత విద్యను రెసిడెన్షియల్ విధానంలో 5వ తరగతి నుండి డిగ్రీ వరకు గత కొన్ని దశాబ్దాలుగా పాఠశాల నడపబడునుచున్నది. ఈ ట్రస్ట్ ఆధ్వర్యంలో నడపబడుతున్న పాఠశాలకు విద్యార్థులను ప్రతిభా ఆధారంగా ప్రవేశాలు కల్పించబడతాయని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీఎస్ యుటిఎఫ్) యాదాద్రిభువనగిరి జిల్లా అధ్యక్షులు ముక్కెర్ల యాదయ్య ప్రధాన కార్యదర్శి మెతుకు సైదులు ఒక ప్రకటనలో తెలియజేశారు. 5,6,7 తరగతుల ప్రవేశ ము కొరకు దరఖాస్తు చేసుకున్న వారికి ఈ ప్రతిభా పరీక్షను ఈ నెల 5 న జిల్లా కేంద్రంలోని తీరందాస్ గోపి విజ్ఞాన కేంద్రం, బంజారా హిల్స్ భువనగిరి లో ఉదయం 9:00 గంటల నుండి మధ్యాహ్నం 12:00 గంటల వరకు టీఎస్ యుటిఎఫ్ యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించబడుతుందని తెలిపారు.

# ఒక్కసారిగా కుప్పకూలిన భారీ వృక్షం

**హుజూర్ నగర్ రూరల్, మే 3 (జనంసాక్షి):**
మండల పరిధిలోని గోపాలపురం గ్రామంలో ముత్యాలమ్మ గుడి ఎదురుగా 150 ఏళ్ల చరిత్ర కలిగిన భారీ వేప చెట్టు శనివారం ఉదయం ఒక్కసారిగా కుప్పకూలిందని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేశారు. ఏళ్ళ తరబడి చిన్నలకు, పెద్దలకు, వృద్ధులకు, ఈ చెట్టు నీడ నిస్తూ గ్రామ సమస్యల పరిష్కారానికి వేదికగా ఉండేదని ఎప్పుడు జనంతో కళకళలాడుతూ ఉండే వేప చెట్టు కూలే సమయానికి అక్కడ ఎవరూ లేకపోవడంతో గ్రామస్తులు అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. వేసవికాలం కావడంతో గాలి దుమ్ములతో చెట్లు విరిగికరెంటు స్తంభాలపై పడే ప్రమాదం ఉందని, అధికారులు గ్రామ సమస్యలను వెంటనే పరిష్కరించాలని, గ్రామస్తులు కోరుకుంటునట్లు వెల్లడించారు.

